మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
శనివారం
19 సెప్టెంబర్ 2026
పేజీలు : 6
@mvaartanews
www.mivaartanews.com

# యువతలో హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కల్పించాలి.





– ఎస్ఆర్ బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఎయిడ్స్ అవగాహన బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్.

**ఖమ్మం సెప్టెంబర్ 18 మీ వార్త ప్రతినిధి:** ఖమ్మం జిల్లాను హెచ్ఐవి, ఎయిడ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఖమ్మంలోని ఎస్ఆర్ బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఎయిడ్స్ అవగాహన బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఎస్ఆర్ బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ పాత బస్టాండ్ వరకు కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, లింక్ వర్కర్లు తదితరులు హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణ, నియంత్రణ, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సందేశాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాప్తిని అరికట్టేందుకు ముందస్తు అవగాహన, జాగ్రత్తలు, బాధ్యతాయుతమైన ఆరోగ్య అలవాట్లు ఎంతో కీలకమని అన్నారు. ముఖ్యంగా యువతలో ఎయిడ్స్ పై శాస్త్రీయమైన అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎయిడ్స్ తో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా, వారికి సామాజిక మద్దతు అందించేలా ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా హెచ్ఐవి నివారణ, నియంత్రణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేయాలని, ముఖ్యంగా యువత, విద్యార్థులు, అధిక ప్రమాదానికి లోనయ్యే వర్గాల్లో అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఎచ్ఐవి ఎలా వ్యాప్తి చెందుతుంది, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధి నిర్ధారణ, చికిత్స, అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య సేవలపై ప్రజలకు సరైన సమాచారాన్ని చేరవేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జానపద కళాబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన కళాజాతా సాంస్కృతిక ప్రదర్శనలు, సంప్రదాయ కథన విధానం పల్లె సుద్దులు ద్వారా ఎయిడ్స్ వ్యాప్తి, నివారణ, చికిత్స మరియు వివక్ష నిర్మూలనపై యువత, ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ డా. రామారావు, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వేణు మాధవ్, అదనపు జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి ఎయిడ్స్ లెప్రసి డాక్టర్ ఎల్. ప్రవీణ, ఎస్ఆర్డబిజిఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ జాకీరుల్లా, ఆర్ఆర్సీ కోఆర్డినేటర్ డాక్టర్ బి. చెంచు రత్నయ్య, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. సునంద, జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ విభాగం అధికారులు, సిబ్బంది, కె.సి. పుల్లయ్య స్వచ్ఛంద సేవా సిబ్బంది, జనవాణి స్వచ్ఛంద సేవా సిబ్బంది, లింక్ వర్కర్స్ స్వచ్ఛంద సేవా సిబ్బంది, ఎ. శంకర్, అప్పా ప్రెసిడెంట్, డిగ్రీ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య సిబ్బందికి సైకిళ్ల బహూకరణ.

– ఆరోగ్యంతో పాటు ఆదాయం, ఖర్చు తగ్గింపునకు సైకిల్ దోహదం: సర్పంచ్.

**చర్ల సెప్టెంబర్ 18 మీ వార్త ప్రతినిధి:** కేశవపురం గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహిస్తూ, గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎంపీడబ్ల్యూ సిబ్బంది సేవలను అభినందిస్తూ కేశవపురం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పారిశుద్ధ్య కమిటీ సిబ్బందికి ఒక్కొక్కరికి సైకిళ్లను గౌరవంగా బహూకరించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాపుల శారద మాట్లాడుతూ.. గ్రామంలో పారిశుద్ధ్యాన్ని కాపాడటంలో సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిరోజూ ప్రజల మధ్య తిరుగుతూ సేవలందిస్తున్న సిబ్బందికి సైకిళ్లు అందించడం ద్వారా వారి విధి నిర్వహణకు మరింత సౌకర్యం కలుగుతుందన్నారు. సైకిల్ వినియోగం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, ప్రతిరోజూ కొంత సమయం సైకిల్ తొక్కడం వల్ల శారీరక వ్యాయామం లభించడంతో పాటు ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. సైకిల్ వినియోగం వల్ల ఇంధన ఖర్చులు తగ్గడంతో కుటుంబ ఆదాయంపై భారం తగ్గుతుందని, పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని తెలిపారు. ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న ఇంధన ధరలు, కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుంటే సైకిల్ వినియోగం ఎంతో అవసరమని అన్నారు. సైకిల్‌కు ఇంధనం అవసరం లేకపోవడంతో రోజువారీ ప్రయాణ ఖర్చులు తగ్గుతాయని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు ఆర్థికంగా కూడా ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. గ్రామంలోని ప్రజలు కూడా వీలైనంత వరకు సైకిల్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కునారపు సతీష్, పంచాయతీ కార్యదర్శి శ్యామ్‌కుమార్, వార్డు సభ్యులు, పారిశుద్ధ్య కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిబ్బందిని శాలువాలతో సత్కరించి, వారి సేవలను అభినందించారు.



# సత్తుపల్లి ఓసీ-3 బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి

– సత్తుపల్లి జీఎం కార్యాలయానికి అన్ని విభాగాలను ఏర్పాటు చేయాలి.

– అసెంబ్లీలో సమస్యలను ప్రస్తావించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.






**సత్తుపల్లి సెప్టెంబర్ 18 మీ వార్త అర్ సి:** సత్తుపల్లి సెక్రటరీ జనరల్, మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డా. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు సత్తుపల్లి ఓసీ–3 బ్లాక్‌ను సింగరేణి సంస్థకే కేటాయించాలని, అలాగే సత్తుపల్లి ఏరియా జీఎం కార్యాలయం ఏర్పాటై దాదాపు సంవత్సరం కావస్తున్నప్పటికీ ఇంకా అన్ని విభాగాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు కాలేదని పేర్కొంటూ సత్తుపల్లి ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు వినతిపత్రం అందజేశారు.ఈ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని స్థానిక శాసనసభ సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ద్వారా కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో సత్తుపల్లి శాసనసభ సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ సత్తుపల్లి ఓసీ–3 బ్లాక్‌ను సింగరేణికే కేటాయించడం, సత్తుపల్లి జీఎం కార్యాలయానికి అన్ని విభాగాలను ఏర్పాటు చేయడం తదితర సమస్యలను ప్రస్తావించారు. సత్తుపల్లి ప్రాంత సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సత్తుపల్లి ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## ఏపీ వ్యాప్తంగా డ్రగ్ కంట్రోల్ అధికారుల తనిఖీలు

**అమరావతి :** డ్రగ్ కంట్రోల్ అధికారులు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగగా తనిఖీలు చేసారు. 100 మందుల దుకాణాల్లో తనిఖీలు.. అందులో 55 దుకాణాల్లో నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తిం,చారు,. భారీగా ట్రామాడోల్ ఇంజక్షన్లు స్వాధీనం చేసుకున్నారు. , ఐదుగురు అరెస్ట్ అయ్యారు. జంగారెడ్డిగూడెం మండలం వేగవరంలో పెద్దమొత్తంలో ట్రామాడోల్ వినియోగిస్తున్నట్లు గుర్తించారు.. ఈ ఏడాది శ్రీలక్ష్మి శ్రీనివాస మెడికల్ ఏజెన్సీ 20 వేల ట్రామాడోల్ ఇంజెక్షన్లు కొనుగోలు చేసినట్లు గుర్తించారు. గుట్టుచప్పుడు కాకుండా దాచిపెట్టిన 7,550 ట్రామాడెక్స్ ఇంజక్షన్లు స్వాధీనం చేసుకునారు. ట్రామాడెక్స్ ఇంక్షన్లను జంగారెడ్డిగూడెం, మేడ్యానపు వరిగూడెం, వేగవరం, కుక్కునూరు తదితర ప్రాంతాల్లోని దుకాణాలు, వ్యక్తులకు సరఫరా చేసినట్లు గుర్తించారు. నకిలీ బిల్లులతో 5,200 ట్రామెక్ ఇంజక్షను డి.రూపా పెడ్డింటి మెడికల్ ఏజెన్సీ కొనుగోలు చేసింది. 3,930 ఇంజెక్షన్లను తెలంగాణలోని ఓ మందుల దుకాణానికి విక్రయించినట్లు బిల్లులు డి.రూపా పెడ్డింటి మెడికల్ ఏజెన్సీ చూపించింది. ఆ లావాదేవీలన్నీ నకిలీవని తెలంగాణ అధికారులు నిర్ధారించారు. శ్రీ లక్ష్మి శ్రీనివాస మెడికల్ ఏజెన్సీ, డి.రూప పెడ్డింటి మెడికల్ ఏజెన్సీల లైసెన్సులు రద్దుకు చర్యలు ప్రారంభించారు.

# పి.వి.ఎన్ కాలనీలో ఆధ్యాత్మిక శోభ. గణనాథునికి ప్రత్యేక పూజలు.

– పాల్గొన్న ఐఎన్టీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతి కుమార్.



**సత్తుపల్లి సెప్టెంబర్ 18 మీ వార్త టౌన్ రిపోర్టర్:** స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణి ఉద్యోగుల పి.వి.ఎన్ సెంటినరీ కాలనీలో కొలువుదీరిన గణేష్ మండపాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఐఎన్టియుసి ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతికుమార్. వారు మాట్లాడుతూ సత్తుపల్లి పి.వి.ఎన్ కాలనీలో కుల, మతాలకు అతీతంగా కాలనీ కుటుంబ సభ్యులందరూ కలిసి గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న కాలనీ కుటుంబ సభ్యులను, గణేష్ కమిటీ సభ్యులను అభినందించారు. వినాయక విగ్రహ దాత దీపిక భాస్కర్ లాల్ దంపతులకు వారి కుటుంబ సభ్యులకు విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. కాలనీలో ఆధ్యాత్మిక శోభ కనపరిచే విధంగా కాలనీ మహిళా సోదర సోదరీమణులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే పూజా కార్యక్రమాలు , సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకునే విధంగా ఉన్నాయని అభినందించారు.గణేశుని ఆశీస్సులు కాలనీ కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, చంద్రశేఖర్, నాగ ప్రకాష్, నరసింహారావు, కంచ శ్రీనివాస్, రఘుపతి, బద్రు, భూక్య రమేష్, వీర రాజు, సందీప్, దాసరి శ్రీనివాస్ ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

# మంచి పోషణ -మంచి ఆరోగ్యం.

– ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందజేయడం మనందరి బాధ్యత.



**సత్తుపల్లి సెప్టెంబర్ 18 మీ వార్త ఆర్ సి:** పోషణ మాసం సందర్భంగా రామన్నపాలెం అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జుంజునూరి కృష్ణకుమారి వరప్రసాద్,ఉప సర్పంచ్ పుచ్చకాయల శంకర్ రెడ్డి ముఖ్య అతిథులు, గా హాజరైనారు,ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ వ్యాక్సిన్లు తప్పనిసరిగా వేయించాలని, పిల్లలకు మంచి పోషకాహారాన్ని అందించే బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని, తద్వారా పిల్లలు భవిష్యత్తులో ఆరోగ్యపరంగా దృఢంగా ఉంటారని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందజేస్తుందని ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరినీ గ్రామంలోని అంగన్వాడీలకు పంపించాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో భాగంగా ఫుడ్ డెమోనిస్ట్రేషన్ గురించి తల్లులకు వివరించారు. అనంతరం పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ గంగాజలం, ఏఎన్ఎం శ్రీలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, లలిత,తల్లులు గ్రామ పెద్దలు హాజరైనారు.

# సింగరేణిలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ క్రీడా సందడి.

– క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్టీయూసీ నేత తీగల క్రాంతి కుమార్.



**సత్తుపల్లి సెప్టెంబర్ 18 మీ వార్త అర్ సి:** సింగరేణిలో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెం, సత్తుపల్లి ఏరియాల సంయుక్తంగా ఫుట్ బాల్, లాంగ్ టెన్నిస్, స్విమ్మింగ్ నిర్వహించారు. పాల్గొన్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఐఎన్టీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతి కుమార్. వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు సానుకూల ఆలోచన విధానం పెంపొందుతుందని తెలిపారు.క్రీడలు వ్యక్తిగత జీవితంలో ఉత్సాహాన్ని , క్రమశిక్షణను పెంచడంతో పాటు మానసిక ప్రశాంతతకు దోహదం చేస్తాయని అన్నారు. గెలుపు , ఓటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని క్రీడాకారులకు సూచించారు. ఎలాంటి గాయాలు, ప్రమాదాలకు తావులేకుండా జాగ్రత్తలు పాటిస్తూ పోటీల్లో పాల్గొనాలని కోరారు. ప్రాంతీయ, కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలో జరిగే క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి కొత్తగూడెం, సత్తుపల్లి ఏరియాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీవైపీఎం జి.హరీష్, ఏఐటీయూసీ నాయకులు గట్టయ్య, సముద్రాల సుధాకర్ ఐఎన్టీయూసీ నాయకులు ఎం.డి. రజాక్, తీగల క్రాంతి కుమార్ , స్పోర్ట్స్ కో–ఆర్డినేటర్ సందబోయిన శ్రీనివాస్, జనరల్ కెప్టెన్ రాజశేఖర్, యూనియన్ ప్రతినిధులు, వివిధ క్రీడల కెప్టెన్లు, క్రీడాకారులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## కామేపల్లి పశువైద్యశాలను మండల కేంద్రం లోనే కొనసాగించాలి.

- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నేత ఎన్ వి రాకేష్.

**కామేపల్లి సెప్టెంబర్ 18 మీ వార్త ప్రతినిధి:** మండల కేంద్రం లోని ప్రభుత్వ పశు వైద్యశాలను వేరే ప్రాంతానికి తరలించకుండా మండల కేంద్రం లోనే కొనసాగించాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఎన్. వి. రాకేష్ శుక్రవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శిధిలావస్థకు చేరిందనే నెపంతో పశువైద్యశాలను తరలించడం వల్ల స్థానిక రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఖాళీగా ఉన్న ఏదైనా ప్రభుత్వ భవనంలోకి పశువుల ఆసుపత్రిని తక్షణమే మార్చాలని, లేదా అందుబాటులో ఉన్న ప్రైవేట్ భవనాన్ని అద్దెకు తీసుకుని అయినా వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు.



రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి, కామేపల్లి మండల కేంద్రంలోనే పశువైద్యశాల కొనసాగేలా చర్యలు తీసుకోవాలని, అలాగే నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రతిభ కు తగ్గ గౌరవం.

- శ్రీశ్రీ కళావేదిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా పోతర్లంక జయరామ్ నియామకం.
- యరామ్ కి అక్షర కీరీటీ అవార్డు ప్రదానం.




సత్తుపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ కవి, ఈమాట పత్రిక విలేకరి పోతర్లంక జయరామ్ శ్రీశ్రీ కళావేదిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, జాతీయ మహిళా అధ్యక్షులు ఈశ్వరి భూషణం, అధికార ప్రతినిధి వరలక్ష్మి సాయిరాం అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. సాహితీ రంగంలో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఈ నియామకం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు, ఇదే వేదికపై జయరామ్‌కు అక్షర కీరీటీ అవార్డును కూడా ప్రకటించారు.



సెప్టెంబర్ 20 ఆదివారం రోజున భద్రాచలం పౌల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల ఎట్టపాక లో జరగనున్న కార్యక్రమంలో అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కుమార్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకుంటారు. ఈ సందర్భంగా జయరామ్ మాట్లాడుతూ శ్రీశ్రీ కళావేదిక 176వ శతాధిక కవి సమ్మేళనంలో ఈ అవార్డు ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. కవులు, కళాకారులను శ్రీశ్రీ కళావేదిక ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తోందని, దేశ విదేశాలలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని కొనియాడారు. కవిగా తనను గుర్తించినందుకు ఎప్పటికీ రుణపడి ఉంటానని ఆయన పేర్కొన్నారు జిల్లా కమిటీ కార్యదర్శిగా నియామకం పొందడంతో పాటు అక్షర కీరీటీ అవార్డుకు ఎంపికైన జయరామ్‌కు సత్తుపల్లి డివిజన్ కవులు, రచయితలు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఘనంగా అభినందనలు తెలియజేస్తున్నారు.

## ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.

- ఆరోగ్య సంరక్షణ పై అవగాహన కలిగి ఉండాలి.
- పోషణ మాసం అవగాహన కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ ఉమ.



**కామేపల్లి సెప్టెంబర్ 18 మీ వార్త ప్రతినిధి:** ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కామేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉమ పిలుపునిచ్చా రు. పోషణ మాసం లో భాగంగా కామేపల్లి మండల పరిధిలోని గరిడేపల్లి, జగన్నాధతండా గ్రామ పంచాయతీలలో శుక్రవారం నిర్వహించిన పోషణ మాసం అవగాహన సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్యం, శిశు పెరుగుదలపై అవగాహన కల్పించారు.

నెల రోజుల పాటు అవగాహన సదస్సులు నిర్వహించడం పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రత, శిశువుల పెరుగుదలపై ప్రజల్లో అవగాహన పెంచడం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పిల్లలకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని కోరారు. పిల్లల పోషణ, శారీరక, మానసిక పెరుగుదలకు మొదటి 1000 రోజులు అత్యంత కీలకమైనవని ఆమె పేర్కొన్నారు. ఈ కాలంలో తల్లితో పాటు తండ్రి కూడా చురుకైన భాగస్వామ్యం వహిస్తూ, బిడ్డ ఆరోగ్యకరమైన పెరుగుదలకు అవసరమైన పోషకాహారం, సంరక్షణ అందించాలని సూచించారు. అదే విధంగా జగన్నాధతండా గ్రామ పంచాయతీలో రేపల్లెవాడ అంగన్వాడీ కేంద్రం లో గర్భిణులకు శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించి, ఆరోగ్యకరమైన బిడ్డ జననం కోసం గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం, ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో గోవింద్రాల సూపర్‌వైజర్ వరలక్ష్మి, ముచ్చర్ల సూపర్‌వైజర్ విజయలక్ష్మి, గరిడేపల్లి, బర్లగూడెం అంగన్‌వాడీ టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, జగన్నాధతండా సర్పంచ్ బానోత్ దీను, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాయకుల కొత్తూరులో ఘనంగా చిరతల భజన ప్రదర్శన.

- విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల్లో అలరించిన పూర్వీకుల కళారూపం.

**చర్ల సెప్టెంబర్ 18 మీ వార్త ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పెద్దముసలేరు పంచాయతీ పరిధిలోని ఎన్ కొత్తూరు గ్రామంలో ఎన్.కొత్తూరు యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విఘ్నేశ్వర స్వామి నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పూర్వీకుల కాలం నుంచి వస్తున్న సంప్రదాయ కళారూపమైన చిరతల భజన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాలెం సత్యనారాయణ ఆధ్వర్యంలో కళాకారులు చిరతల భజనను పాటలు, నృత్యాలతో ఎంతో ఉత్సాహంగా ప్రదర్శించారు. సంప్రదాయ వాయిద్యాల నడుమ కళాకారులు ప్రదర్శించిన భజన పాటలు, నృత్యాలు గ్రామస్తులు, పెద్దలు, పిల్లలు, భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పూర్వీకుల కళా సంప్రదాయాలను నేటి తరానికి పరిచయం చేస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామస్తుల నుంచి మంచి స్పందన లభించింది. విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు. చిరతల భజన ప్రదర్శనను వీక్షించేందుకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పాటలు, నృత్యాలతో సాగిన ప్రదర్శనతో ఉత్సవ ప్రాంగణం సందడిగా మారింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామంలోని పెద్దలు, యువత, మహిళలు, పిల్లలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సంప్రదాయ కళలను పరిరక్షిస్తూ, ఆధ్యాత్మికతతో పాటు గ్రామీణ సంస్కృతి, కళలను ప్రోత్సహించేలా ఉత్సవాలను నిర్వహిస్తున్న ఎన్.కొత్తూరు యూత్ కమిటీని గ్రామ పెద్దలు అభినందించారు.



## పశువుల ఆరోగ్య పరిరక్షణ పై రైతులు అవగాహన కలిగి ఉండాలి.

- సమతుల్యమైన ఆహారం పశువులకు అందించాలి.
- కామేపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ నాగులు.
- గోవింద్రాలలో పశువైద్య శిబిరం విజయవంతం.

**కామేపల్లి సెప్టెంబర్ 18 మీ వార్త ప్రతినిధి:** పశువుల ఆరోగ్య పరిరక్షణ పై రైతులు అవగాహన కలిగి ఉండాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ జి. నాగులు కోరారు. పశువుల సంతానోత్పత్తి సమస్యల పరిష్కారానికి పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కామేపల్లి మండలం గోవింద్రాలలో శుక్రవారం ఫెర్టిలిటీ క్యాంపు నిర్వహించారు. సర్పంచ్ బానోత్ కమల దేవయ్య, ఉపసర్పంచ్ ఆలోత్ తార శివ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కామేపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ జి.నాగులు రైతులకు పశువుల పోషణ, సంతానోత్పత్తి, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. పచ్చిమేతతో పాటు జొన్న, మొక్కజొన్న తదితర మేత పంటలను సాగు చేసి పశువులకు సమతుల్యమైన పోషకాహారం అందించాలని సూచించారు. సబ్సిడీపై అందుబాటులో ఉన్న గడ్డి



విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పశువులను ఎక్కువసేపు బురద, తడి ప్రదేశాల్లో ఉంచడం వల్ల కాళ్లకు ఇన్ఫెక్షన్లు, పుండ్లు ఏర్పడే అవకాశం ఉందని, పశువుల కొట్టాలను పరిశుభ్రంగా, పొడిగా ఉంచాలని సూచించారు. ప్రసవం అనంతరం గర్భసంచిలో ఇన్ఫెక్షన్, వాపు వంటి సమస్యలు తలెత్తితే సంతానోత్పత్తిపై ప్రభావం చూపే



అవకాశం ఉందని వివరించారు. ఇలాంటి సమస్యలను తొలిదశలోనే గుర్తించి పశువైద్యులను సంప్రదించాలని రైతులకు సూచించారు. శిబిరంలో పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమం లో జూనియర్ వైద్యులు, సూపర్వైజర్ వెంకటేష్, గోపాలమిత్రులు లక్ష్మయ్య, నాగు తదితరులు పాల్గొన్నారు.

## కరువు బారిన చర్ల రైతులు కూలీలు ప్రభుత్వం ఆదుకోవాలి - ఏఐకేఎంఎస్ డిమాండ్.

- తహసిల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేత.

**చర్ల సెప్టెంబర్ 18 మీ వార్త ప్రతినిధి:** చర్ల మండలంలో సాధారణ వర్షపాతం కంటే 50% తక్కువ వర్షపాతం నమోదై కరువు పరిస్థితులు నెలకొన్నాయని, రైతులు, కూలీలను ఆదుకోవాలని అఖిల భారత రైతు-కూలీ సంఘం ఏఐకేఎంఎస్ చర్ల మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది ఈ సందర్భంగా నాయకులు సంతపూరి సురేష్ మాట్లాడుతూ, అదును ప్రకారం వర్షాలు పడకపోవడం వల్ల ఈ సీజన్ లో తీవ్ర పంట నష్టం జరగబోతోందని, అప్పులతో ఉన్న రైతులు, ఉపాధి లేని కూలీలు పస్తులు ఉండే పరిస్థితి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వలసలు పెరిగే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు.

**ఏఐకేఎంఎస్ సంఘం ప్రధాన డిమాండ్లు:**

కరువుపై క్షేత్రస్థాయి అధ్యయనం చేసి నివేదిక తయారు చేయాలి.

పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి, రైతు ఆత్మహత్యలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి.




బోర్లకు రోజుకు 16 గంటల నాణ్యమైన కరెంటు ఇవ్వాలి.

రేషన్ ద్వారా నిత్యవసరాలు సబ్సిడీపై ఇవ్వాలి.

ఉపాధి హామీ కూలీలకు రూ.600 కూలితో 200 రోజుల పని కల్పించాలి.

వ్యవసాయ కూలీలకు ఇస్తామన్న రూ.12 వేల పథకం బకాయిలతో కలిపి రూ.36 వేలు వెంటనే ఇవ్వాలి.

బ్యాంకు రుణాలు రద్దు చేయాలి.

సీతారామ ప్రాజెక్టు నీళ్లతో మండలంలోని రేగులగండి, పగిడేరు, సాంబయ్యగూడెం చెరువులను నింపి శాశ్వత కరువు నివారణ చేపట్టాలి. ఈ కార్యక్రమంలో ఏఐ కేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గం పిలుపులో భాగంగా కరువు సహాయక చర్యలు చేపట్టాలని చర్ల డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చి, పోస్టర్ ఆవిష్కరణ చేసిన అఖిలభారత రైతు కూలి నాయకులు కుంజ జోగారావు మట్ట నరసింహారావు గొంది ముయన్న రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు పై సమీక్ష స్థల సేకరణ పూర్తి.

- పంచాయతీ అభివృద్ధికి సహకరించండి గ్రామ సర్పంచ్.

**కారేపల్లి సెప్టెంబర్ 18 మీ వార్త ప్రతినిధి:** సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయనున్న విద్యుత్ సబ్ స్టేషన్కు సంబంధించి స్థలము సేకరణ పూర్తయిందని మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ అన్నారు. మాదారం గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం విద్యుత్ సబ్స్టేషన్, పైప్లైన్ ఏర్పాట్లకి సంబంధించి వార్డు సభ్యులు గ్రామస్తులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా విద్యుత్ సమస్యను ఏర్పాటుకు వైకుంఠధామం సమీపంలో డంపింగ్ యార్డ్ వద్ద గల భూమిని ఇటీవల చదును చేశారు. దీనికి సంబంధించి ఏర్పాట్లపై స్థానికుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధికి రాజకీయాలకతీతంగా అందరూ సహకరించాలని కోరారు జంగాల కాలనీ రహదారి మార్గంలో నిర్మాణం చేపట్టనున్న డ్రైనేజీలకు సంబంధించి త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. అయితే ఆ మార్గంలో మంచినీటి పైప్లైన్ ఉండటంతో ప్రత్యామ్నాయ ఏర్పాటు గురించి పరిశీలిస్తున్నట్లు తెలిపారు. స్థానిక



కుటుంబాలకు నీటి ఇబ్బంది కలగకుండా పైపులైను ఏర్పాటు చేసే విషయం పరిశీలిస్తున్నట్టు తెలిపారు. ఇటీవల పంచాయతీలో వీధిలైట్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, వార్డు సభ్యులు, నాయకులు, మాజీ సర్పంచ్, అజ్మీర్ నరేష్ నాయక్, తుమ్మొజు రామ్మూర్తి, మంకెన్ని చిన్న సైదులు, గుర్రం కిట్టు, కాసాని లక్ష్మీనారాయణ, కిలారి వెంకటేశ్వర్లు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# చేయూత దరఖాస్తుదారుల క్షేత్రస్థాయిలో పరిశీలన.

- మంగలి తండా గ్రామంలో వివరాలు అడుగుతున్న ఎంపీడీవో.





**కారేపల్లి సెప్టెంబర్ 18 మీ వార్త ప్రతినిధి:** చేయూత సామాజిక భద్రత పెన్షన్ల పథకం కింద కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి అర్హతలను క్షేత్రస్థాయిలో పరిశీలన సింగరేణి మండలం లో ముమ్మరంగా కొనసాగుతుంది. మండల పరిధిలోని మంగళ్ తండా కొత్త తండా ఉసిరికాయ పల్లి గ్రామంలో శుక్రవారం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటింటికి తిరుగుతూ ఎంపీడీవో పద్మ వివరాలను పరిశీలించారు. సింగరేణి మండలం లో సుమారు ఆన్లైన్లో 857 మంది లబ్ధిదారులు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. మండలంలో 11 గ్రామపంచాయతీలను ఎంపీడీవో ఇరిగేషన్ ఏఈ 10 మరో ఏఈ రాజీవ్ గాంధీ 9 ఎంఈఓ 11 గ్రామపంచాయతీలో పరిశీలన నిర్వహిస్తున్నారు . ఈనెల 16 నుంచి 25 వ తేదీ వరకు పెన్షన్ దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టనున్నారు.. చేయూత పెన్షన్ల కోసం వచ్చిన ప్రతి దర ఖాస్తును ప్రభుత్వం నిర్దేశించిన అర్హత ప్రమాణాల ప్రకారం క్షుణ్ణంగా వివరాలు సేకరిస్తున్నారు. దరఖా స్తుదారుల నివాస స్థితి, సామాజిక, ఆర్థిక పరిస్థితులు, పెన్షన్ కేటగిరీ, అర్హత ప్రమాణాలు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ధారించాల్సి ఉంటుంది.చేయూత పెన్షన్ల కోసం వచ్చిన ప్రతి దర ఖాస్తును ప్రభుత్వం నిర్దేశించిన అర్హత ప్రమాణాల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. దరఖా స్తుదారుల నివాస స్థితి, సామాజిక, ఆర్థిక పరిస్థితులు, పెన్షన్ కేటగిరీ, అర్హత ప్రమాణాలు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. అర్హత ఉన్న దరఖాస్తులను స్పష్టంగా గుర్తించడంతో పాటు, అనర్హత ఉన్న దరఖాస్తులకు నిర్దిష్ట కారణాన్ని చేయూత వెరిఫికేషన్ మొబైల్ యాప్లో తప్పనిసరిగా నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఎం హరి పంచాయతీ కార్యదర్శి భూక్య నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి తిరుగుతూ నిర్వహిస్తున్న పారిశుధ్య పనులు

## పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి.





**కారేపల్లి సెప్టెంబర్ 18 మీ వార్త ప్రతినిధి:** గ్రామ పంచాయతీలో పచ్చదనం పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించామని ఇందులో భాగంగా ఇంటింటికి తిరుగుతూ పరిసరాల్లో నిల్వ నీటిని తొలగించడంతోపాటు ఫీమో పాస్ పిచికారి చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ గుగులోతు సుజాత పంచాయతీ కార్యదర్శి ఎం అశోక్ అన్నారు. పాటిమీది గుంపు గ్రామపంచాయతీలో దోమల నివారణకి వివిధ రకాలైన పారిశుధ్య కార్యక్రమాలు శు క్రవారం నిర్వహించారు.. అలాగే వీధిలైట్లు కొనుగోలు చేసి అన్నిచోట్ల వీధి లైట్లు అమర్చడం తో పాటు పాఠశాల పరిసరాలు శుభ్రం చేశారు. అంగన్వాడి సెంటర్ సర్పంచ్ తో కలిసి సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టామని ఇందులో భాగంగా ఇటీవల బ్లీచింగ్ పౌడర్ చల్లడంతోపాటు దోమల నివారణ మందు స్ప్రే చేసినట్టు తెలిపారు. ప్రధానంగా స్థానికులు తమ పరిసరాలు పరిశు భ్రత మంచిగా ఉంచుకుంటే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. ఇండ్లలో నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. చెత్తాచెదారాన్ని గ్రామపంచాయతీ ట్రాక్టర్లు వేయాలని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారుతండ గ్రామ పంచాయతీ లో ఇంటింటికి తిరిగి డ్రై డే నిర్వహించడంతో పాటు నీరు ఆగి ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయడం ఫీమోపాస్ స్ప్రే చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 17 డిమాండ్ల సాధనకు రిలే నిరాహార దీక్ష.

- చర్ల--భద్రాచలం రహదారి నిర్మాణం చేపట్టాలి: సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్.







**చర్ల సెప్టెంబర్ 18 మీ వార్త ప్రతినిధి:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో చర్లలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. డివిజన్ నాయకులు పాలెం సుక్కయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ దీక్షకు పార్టీ డివిజన్ నాయకులు సాయన్న, చర్ల మండలం దోసినపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ గొంది ముయ్యన్న మద్దతు తెలిపారు. పాలెం సుక్కయ్యకు మాస్‌లైన్ పార్టీ టవల్ కప్పి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు సాయన్న, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు కంగాల అభిరామ్ మాట్లాడుతూ చర్ల నుంచి భద్రాచలం వరకు పూర్తిగా దెబ్బతిన్న రహదారిని తొలగించి నూతన రహదారి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. సాగులో ఉన్నప్పటికీ సర్వే, పట్టాలు లేని పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. ఇసుక లారీల రాకపోకలను నియంత్రించి ప్రజల ప్రాణాలను కాపాడాలని, ఇసుక లారీల ప్రమాదాల్లో మృతి చెందిన కుటుంబాలకు రూ.కోటి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల బిల్లులను వెంటనే చెల్లించాలని, సంబంధిత చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరారు. అలాగే ఐదో షెడ్యూల్ ప్రాంతాల హక్కులను రక్షించాలని, గిరిజన రైతులు సాగు చేస్తున్న పోడు భూముల్లో పంటలను ధ్వంసం చేయడం, పీకి వేయడం నిలిపివేయాలని వారు కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మొత్తం 17 డిమాండ్ల సాధనకు రిలే నిరాహార దీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్‌లైన్ పార్టీ భద్రాచలం డివిజన్ నాయకురాలు సిమిడి సుజాత, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు చింతకాయల సరళ, ఐక్య రైతు సంఘం మండల అధ్యక్షులు కల్లూరు కృష్ణ, పార్టీ మండల నాయకులు కొరసారాంశెట్టి పునీష్ రావు, తాటి మురళి, మోడీ ఎం. సమ్మక్క, కల్లూరు సంధ్య, సుంకరి సమ్మక్క, గణేషు, పాలెం ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వైఖరిపై చర్ల బీఆర్ఎస్ నేతల ఆగ్రహం.

- ఇసుక లారీలను అడ్డుకుని కుదునూరులో భారీ ధర్నా.





**చర్ల సెప్టెంబర్ 18 మీ వార్త ప్రతినిధి:** భద్రాద్రి నియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు విఫలమయ్యారని ఆరోపిస్తూ చర్ల మండల బీఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో కుదునూరు గ్రామంలో భారీ ధర్నా నిర్వహించారు. ఇసుక లారీల రాకపోకలను నిరసిస్తూ చేపట్టిన ఈ ఆందోళనకు భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ రావులపల్లి రాంప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ.. అభివృద్ధి కోసమే అధికార పార్టీలో చేరుతున్నానని, నిధులు తీసుకొచ్చి ఏజెన్సీ ప్రాంత రూపురేఖలు మారుస్తానని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు గతంలో చెప్పినప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని విమర్శించారు. నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలపై ఎమ్మెల్యే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాన రహదారులు అధ్వానంగా మారాయి: భద్రాచలం నుంచి వాజేడు వరకు ఉన్న ప్రధాన రహదారి గుంతలమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అత్యవసర వైద్యం కోసం రోగులు, గర్భిణులను తరలించడంలో కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇసుక లారీలతో రోడ్లకు నష్టం: గోదావరి పరివాహక ప్రాంతం నుంచి భారీగా ఇసుక లారీలు రాకపోకలు సాగిస్తుండటంతో అంతర్గత రహదారులు దెబ్బతింటున్నాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. భారీ వాహనాల రాకపోకలతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని, అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాలిపేరు ఆయకట్టుపై ఆందోళన: తాలిపేరు ప్రాజెక్టు పరిధిలో గేట్లు, కాలువల నిర్వహణపై దృష్టి సారించి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు పట్టించుకోవాలని కోరారు. అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలో ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన అంశాన్ని ప్రస్తావిస్తూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు, సోయం రాజారావు, సయ్యద్ అజీజ్, పాకాల సత్యనారాయణ, రాజు మాతని, రాము, గొర్ల రాజబాబు, పంజా రాజు, కాకి అనిల్, కొంభతిని రాము, ఆంబోజి సతీష్, కుప్పాల సౌజన్య, కుప్పాల నిరంజన్, పలక రమేష్, కుదునూరు సర్పంచ్ కుంజ కమల, ఎడ్ల రామదాసు, పాసిగంటి సంతోష్, గాదంశెట్టి కిషోర్, మెంతుల నాగరాజు, గోరింట్ల వెంకటేశ్వరరావు, కనుకు వీరభద్రం, తడికల చంద్రశేఖర్, సంతపురి సతీష్, మామిడి రాజు, తడికల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

### ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు..

ముగ్గురు విద్యుత్ శాఖ సిబ్బంది మృతి..

ఇద్దరికి తీవ్ర గాయాలు

**శంకరపట్నం :** కరీంనగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గురువారం రాత్రి శంకరపట్నం మండలం తాడికల్ గ్రామ శివారులో జాతీయ రహదారిపై రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. కారు నిజామాబాద్ నుంచి వరంగల్ వైపు వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా విద్యుత్ శాఖకు చెందిన ఐదుగురు సిబ్బంది కారులో వరంగల్ వైపు బయలుదేరారు. తాడికల్ గ్రామ శివారుకు చేరుకోగానే రహదారి పక్కన ఆగి ఉన్న లారీని కారు వేగంగా వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది.

## కామేపల్లి గురు హరిహర క్షేత్రంలో మహిళలు సామూహిక కుంకుమ పూజ.



**కామేపల్లి సెప్టెంబర్ 18 మీ వార్త ప్రతినిధి:** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన కామేపల్లి లోని గురు హరిహర క్షేత్రంలో సామూహిక మహిళలచే కుంకుమ పూజ నిర్వహించారు. సాయిరామకృష్ణ నరసింహ శర్మ చే పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత గణపతి నవరాత్రి ఉత్సవాలు, కుంకుమ పూజ విశిష్టతను భారీగా హాజరైన మహిళలు, భక్తులకు సాయిరామకృష్ణ నరసింహ శర్మ వివరించడం జరిగింది.

## కామేపల్లి ఎంపీడీవో ధరావత్ సోంలాల్ ను ఘనంగా సన్మానించిన అజంతా మండల మహిళా సమాఖ్య.



**కామేపల్లి సెప్టెంబర్ 18 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ధరావత్ సోంలాల్ ను అజంతా మండల మహిళా సమాఖ్య, గ్రామ సమాఖ్యల సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. స్థానిక రైతువేదికలో మండల సమాఖ్య అధ్యక్షురాలు కన్నమాల ఉషశ్రీ అధ్యక్షతన నిర్వహించిన 20వ, వార్షికోత్సవ మహాసభకు ఎంపీడీవో ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆయన సేవలను సభ్యులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఎం.వెంకటరామారావు, ఐసీడీఎస్ సీడీపీవో ఉమ, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## కెప్టెన్ బంజర పంచాయతీ లో పరిశుభ్రతకు ప్రాధాన్యత.

- ప్రజా ఆరోగ్యం, గ్రామాల అభివృద్ధియే లక్ష్యం.

- సర్పంచ్ ఆరెం అచ్చమ్మ.



**కామేపల్లి సెప్టెంబర్ 18 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం కెప్టెన్ బంజర పంచాయితీలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు ఆ పంచాయతీ సర్పంచ్ ఆరేం అచ్చమ్మ స్పష్టం చేశారు. శు క్రవారం పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ముమ్మరంగా క్లోరినేషన్, పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పరిసరాలు పరిశుభ్రంగా ఉండటం ద్వారా వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ప్రజల ఆరోగ్యం గ్రామ అభివృద్ధి పరిశుభ్రతే లక్ష్యం గా కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామ్ లాల్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## ఆపదలో అభయహస్తం.






**కొత్తగూడెం సెప్టెంబర్ 18 మన మీ వార్త:** మహిళలు, బాలికల భద్రత, వేధింపుల నివారణపై అవగాహన కల్పించేందుకు గురువారం ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్లో షీ టీమ్--భరోసా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో షీ టీమ్ ఎస్ఐ రమాదేవి పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. రాగింగ్, టీజింగ్, బ్లాక్‌మెయిలింగ్, అసభ్యకర మెసేజ్‌లు, తప్పుడు ఫోన్ కాల్స్, బహిరంగ ప్రదేశాల్లో వేధింపులు వంటి ఘటనలు ఎదురైనప్పుడు భయపడకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. షీ టీమ్స్ మహిళలు, బాలికలకు అండగా ఉంటాయని, బాధితుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లేందుకు ఇబ్బంది పడేవారి వద్దకే షీ టీమ్స్ చేరుకుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాయని చెప్పారు. ఫోన్, వాట్సాప్ తదితర మార్గాల ద్వారా ఫిర్యాదు చేయవచ్చని వివరించారు.
ఈ సందర్భంగా పోక్సో చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం తదితర చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో 112కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని ఎస్ఐ రమాదేవి సూచించారు. కార్యక్రమంలో భరోసా కో ఆర్డినేటర్ సుమలత, ఏ ఎస్ ఐ కస్తూరి, పిసి రాంబాబు,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన కీసర సీఐ, ఎస్ఐ..

## స్థానికుల సంబరాలు

**మేడ్చల్ మల్కాజిగిరి** కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో ఏసీబీ ట్రాప్ తో సీఐ ఆంజనేయులు, ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి పట్టుబడటం హాట్ టాపిక్గా మారింది. లంచం తీసుకున్న కేసులో సీఐ, ఎస్ఐలను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. అయితే సీఐ, ఎస్ఐ పట్టుబడటంతో స్థానికుల సంబరాలు చేసుకున్నారు. కీసర, బోగారం గ్రామాల వారు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకుని బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. పలు కేసుల్లో లంచం ఇవ్వాలంటూ వేధించారని స్థానికులు ఆరోపించారు.

## నరసరావుపేటలో మసాజ్ సెంటర్పై

## పోలీసుల ఆకస్మిక దాడి

**నరసరావుపేట :** నరసరావుపేటలో మసాజ్ సెంటర్పై పోలీసులు ఆకస్మిక దాడి చేసారు. ఓ వ్యక్తి, ముగ్గురు మహిళల ను అదుపులోకి తీసుకున్నారు. మసాజ్ సెంటర్లో జరుగుతున్న కార్యకలాపాల వెనుక సూత్ర దారులు ఎవరు..?

## భద్రాచలం బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ గా ధనసరి నాగమణి బాధ్యతలు స్వీకరణ.



**భద్రాచలం సెప్టెంబర్ 18 మన మీ వార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం లోని బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ గా ధనసరి నాగమణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బీఈడీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ భవాని బాధ్యతలు అప్పగించారు. బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించిన ధనసరి నాగమణి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ తమ ఛాంబర్లలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పిఓ అభినందించారు. అంతకుముందు బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ గా దానసరి నాగమణి బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆమె ఛాంబర్ లో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూణేమ్ కృష్ణ కలిసి అభినందనలు తెలిపారు.

## ఉపాధ్యాయుడు మూడ్ శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ ఈరు నాయక్.

- సోమ్లి చిత్రపటానికి నివాళులు.



**కామేపల్లి సెప్టెంబర్ 18 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామానికి చెం దిన ఉపాధ్యాయుడు మూడ్ శ్రీనివాస్ కుటుం బాన్ని టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ ఈరు నాయక్ పరామర్శించారు. శ్రీనివాస్ మాతృమూర్తి సోమ్లి మృతి చెందటంతో వారి కు టుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించా రు.ఆమె మృతి తీరని లోటు అని పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన సోమ్లి దశదిన కార్యక్ర మం లో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శివ నాయక్, బర్లగూడెం సర్పంచ్ మాలోత్ కిషన్, టీఎస్ టిటిఎఫ్ గార్ల మండల అధ్యక్షులు వీరు,జిల్లా నాయకులు భోజ్య నాయక్, నరేష్, శ్రీనివాస్, కోటయ్య, మం జీ, మోహన్, ఏటీఎఫ్ రాష్ట్ర నాయకులు మోకా ళ్ళ రామచంద్రు, సీఆర్పీలు ఉపేందర్, వీరన్న తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## ఆలేరు నియోజకవర్గంలో నీళ్ల సమస్యకు త్వరలో పరిష్కారం

**మంత్రి కోమటిరెడ్డి**

శాసనసభ జీరో అవర్ లో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అడిగిన ప్రశ్నకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమాధానం ఇచ్చారు. ఆలేరు నియోజకవర్గంలో చిన్న మున్సిపాలిటీలు ఇన్కమ్ లేక ఇబ్బందులు పడుతున్నాయి. కొత్తగా ఆర్డిఓ కార్యాలయం మంజూరు చేస్తే ఆలేరు ప్రాంతానికి కేటాయిస్తామని హామీ ఇచ్చారు . ఆలేరు ప్రాంతానికి కేటాయించాలని సభ ద్వారా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్తున్నాను. యాదగిరిగుట్టకు రోజుకు లక్షమంది భక్తులు వస్తున్నారు. బ్రిడ్జ్ స్థానంలో రోడ్ వెడల్పు చేసేందుకు కసరత్తు జరుగుతుంది. కేంద్రం సహకారంతో పర్వత్ మాలా స్కీంలో 2రోప్ వేలు యాదగిరిగుట్ట,తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాము. నీళ్ల సమస్యపై చర్చించి త్వరలోనే పరిష్కారం చూపటం జరుగుతుందని అన్నారు.

## ఆత్మకూరులో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటన

**ఆత్మకూరు :** ఆత్మకూరులో తన పర్యటనలో భాగంగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఆత్మకూరులోని వెస్ట్ ఎంపీపీఎస్ పాఠశాల ప్రాంగణంలో రూ.28.30 లక్షల వ్యయంతో నిర్మించిన భవిత భవనాన్ని చిన్నారులతో కలిసి ప్రారంభించారు. ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో రూ.53 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వనరుల కేంద్రం (ఎంఆర్సీ), ఎంఈఓ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి ఆనం వెల్లడించారు. ఆత్మకూరు మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో మంత్రి పాల్గొన్నారు.

## ఫాస్ట్ ట్రాక్ లో 22-ఏ పరిష్కారం

**ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు**

**118 జీవో ప్రకారం 19నుంచి రెగ్యులరైజేషన్**

**అసెంబ్లీలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**హైదరాబాద్:-** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసన సభలో చేసిన ప్రకటనకు అనుగుణంగా 22-ఏ కు సంబంధించిన అన్ని అంశాలను ఫాస్ట్ ట్రాక్ లో పరిష్కరించడానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు శుక్రవారం నాడు శాసనసభలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. ఇందుకు సంబంధించి జీ.ఓ.ఆర్.టి నెం. 564 ను , జారీచేసినట్లు తెలిపారు. ఈ కమిటీకి చైర్మన్ గా సిసిఎల్ఎ డి.ఎస్. లోకేష్ కుమార్ వ్యవహరిస్తారు. లా సెక్రటరీ, పాపి రెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, ఐ.జీ. రాజీవ్ గాంధీ హనుమంతు సభ్యులుగా ఉంటారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులుగా ఆనాడు ఎల్ బి నగర్ నియోజకవర్గంలోని పలు కాలనీల్లో ఉన్న రెగ్యులరైజేషన్ సమస్యను పరిష్కరిస్తానని ఇచ్చిన హామీ మేరకు రంగారెడ్డి జిల్లాలోని ఎల్.బి. నగర్ నియోజకవర్గంలో 118 జీ.ఓ. ప్రకారం 9,700 ప్లాట్ల రేగ్యులరైజేషన్ కు సంబంధించిన మెమోను శుక్రవారం నాడు జారీ చేయడం జరిగిందన్నారు.

ఈ జీ.ఓ. ప్రకారం ఆ ప్రాంతంలో రేపటి నుంచి రెగ్యులరైజేషన్ ప్రక్రియ ప్రారంభిస్తున్నామని, ఇది నిరంతర ప్రక్రియ. ఈ సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. దశాబ్దాల కాలంగా అక్కడ ప్లాట్లు తీసుకొని ఇండ్ల నిర్మాణం చేసుకొని నివాసం ఉంటున్న ఇండ్ల యజమానులు 118 జీ.ఓ. ప్రకారం స్థానిక అధికారులను సంప్రదించి నిబంధనల ప్రకారం రెగ్యులరైజ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేసారుసింగరేణి ప్రాంతంలో ఇండ్ల స్థలాల రెగ్యులరైజేషన్‌కు సంబంధించి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో జీవో 76ను జారీ చేశారని ఆ జీవోను అనుసరించి శనివారం నాడు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కగారి ఆధ్వర్యంలో సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించి రెగ్యులరైజేషన్ ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు.అలాగే రెవెన్యూ రికార్డులలో 22ఎలో ఉండి హెచ్ఎండిఎ ,డిటిసిపి,జిహెచ్ఎంసీ అనుమతులతో లేఅవుట్లు వేసిన ప్రాంతాలను 22ఎ నుంచి తొలగించే విషయంలో ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో అలరించిన విశ్వశాంతి విద్యార్థుల నృత్య ప్రదర్శనఅభినందించిన సండ్ర, మువ్వా.






**సత్తుపల్లి సెప్టెంబర్ 18 మీ వార్త టౌన్ రిపోర్టర్:** సత్తుపల్లి గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణ శివారులోని ప్రసన్న గణపతి ఆలయంలో విశ్వశాంతి పాఠశాల విద్యార్థులు నిర్వహించిన ప్రత్యేక నృత్య ప్రదర్శనలు భక్తులను, ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వినాయకుని వైభవాన్ని, భక్తిభావాన్ని ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ నృత్యాలు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో భక్తి నృత్యాలు, గణపతి నృత్యాలు, ఆకట్టుకునే అభినయంతో ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.కళలతో పాటు విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణను పెంపొందించాలనే లక్ష్యంతో ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.ఈ సందర్భంగా సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు విద్యార్థుల నృత్య ప్రదర్శనలను అభినందించారు. విద్యార్థులకు నృత్య శిక్షణ అందించిన కోలాట బృందం కళాకారులు తడికమళ్ల నరేష్ తదితరులను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, విశ్వశాంతి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, భక్తులు పాల్గొన్నారు.

## రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించే శక్తుల కుట్రలను తిప్పికొట్టాలి.





**సత్తుపల్లి సెప్టెంబర్ 18 మీ వార్త టౌన్ రిపోర్టర్:** స్థానిక సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాత సెంటర్లో తెలంగాణ రైతన్న సాయుధ పోరాట వారోత్సవాలను ముగింపు సందర్భంగా నిర్వహించిన సభ రావుల రాజబాబు అధ్యక్షతన జరిగినది సందర్భంగా వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించే శక్తుల కుట్రలను తిప్పికొట్టాలని సీపీఐ(ఎం) సీఎం జిల్లా కమిటీ సభ్యుడు మోరంపూడి పాండురంగారావు మాట్లాడుతూ.. వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం -- ప్రాముఖ్యతపై ప్రసంగించారు. ఈ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులను అవమానపర్చేలా వ్యవహరించే బీజేపీ మతోన్మాద శక్తుల కుట్రలను ఎండగట్టాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుల వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని ప్రజా ఉద్యమ కార్యాచరణతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు.

రైతాంగ సాయుధ పోరాట యోధులు నిజాం నిరంకుశ పాలనను ఎదుర్కొని, రజాకార్లకు ముచ్చెమటలు పట్టించిన విషయాన్ని గుర్తుచేశారు. అలాంటి చరిత్ర గురించి మాట్లాడే అర్హత కూడా బీజేపీకి లేదని విమర్శించారు. వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఘనకీర్తిని భవిష్యత్ తరాలకు తెలియజేయడం మనందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.అట్టి గొప్ప చరిత్రను స్మరించుకునేందుకు గ్రామగ్రామాన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు హాజరవుతున్నారు ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పార్టీ సానుభూతిపరులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రావుల రాజబాబు, రైతు సంఘం నాయకులు సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, రైతు సంఘం జిల్లా నాయకులు శ్రీహరి, సైదా, కోటయ్య, బలగాని శ్రీను, చప్పిడి భాస్కర్ రాము నల్లగట్ల వెంకటేశ్వరావు జిలాని రామకృష్ణ వెంకన్న శివ శ్రీనివాసరావు బడే మియా నభి మీరాజ్ లక్ష్మణ్ మరియు తదితరులు పాల్గొన్నారు అక్షర దోషం లేకుండా ప్రెస్ నోట్ రూపంలో ఇవ్వగలరు

## కామేపల్లి ప్రభుత్వ పశు వైద్యశాల పింజరమడుగు కు తరలింపు.

- ఆందోళన చెందుతున్న రైతులు.
- కామేపల్లి లోనే పశు వైద్యశాలను కొనసాగించాలి.
- ప్రభుత్వం తక్షణమే నూతన భవనం మంజూరు చేసి నిర్మించి ఇబ్బందులను తొలగించాలి.
- రైతులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాల నాయకులు, మండల ప్రజలు డిమాండ్.







**కామేపల్లి, సెప్టెంబర్ 18 మీ వార్త ప్రతినిధి:** మండల కేంద్రమైన కామేపల్లి లోని మండల ప్రభుత్వ పశు వైద్యశాలను శుక్రవారం పింజరమడుగు గోపాలమిత్ర భవనంకు తరలించారు.వైద్యశాల భవనం శిధిలావస్థకు చేరి ప్రమాద భరితంగా ఉండడంతో తరలించా రు.అనేక మార్లు పాలకులకు,జిల్లా,మండల అధికార యంత్రంగానికి విన్నవించిన ఫలితం లేకపోవడంతో గత్యంతరం లేక సిబ్బంది భవనం ను తరలించారు.దీంతో రైతులు ఆందోళన చెం దుతున్నారు.ప్రభుత్వం తక్షణమే నూతన భవనం మంజూరు చేసి నిర్మించి రైతులు,పశువైద్య సిబ్బంది ఇబ్బందులను తొలగించాలని ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు, మండల వాసులు, రైతులు, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.భవనం మంజూరు చేసి ప్రభుత్వం నిర్మించేంతవరకు మండల కేంద్రంలోని పశువైద్యశాలను కొనసా గించేలా అన్ని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని యెడల ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

## ఆపదలో అభయహస్తం.. మహిళలు, బాలికలకు షీ టీమ్ అండ.






**చర్ల సెప్టెంబర్ 18 మీ వార్త ప్రతినిధి:**

మహిళలు, బాలికల భద్రత, వేధింపుల నివారణపై అవగాహన కల్పించేందుకు గురువారం ఎస్ఆర్ ప్రైమ్ పాఠశాలలో షీ టీమ్, భరోసా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్ఐ రమాదేవి పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. రాగింగ్, వేధింపులు, బెదిరింపులు, అసభ్యకర సందేశాలు, తప్పుడు ఫోన్ కాల్స్, బహిరంగ ప్రదేశాల్లో వేధింపులు వంటి ఘటనలు ఎదురైనప్పుడు భయపడకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళలు, బాలికలకు షీ టీమ్‌లు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని, బాధితుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.పోలీస్ స్టేషన్‌కు వెళ్లేందుకు ఇబ్బంది పడేవారి వద్దకే షీ టీమ్ సిబ్బంది చేరుకుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని వివరించారు. ఫోన్, వాట్సాప్ తదితర మార్గాల ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు.ఈ సందర్భంగా పిల్లలపై లైంగిక నేరాల నిరోధక చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం తదితర చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో 112కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని ఎస్ఐ రమాదేవి సూచించారు. ఈ కార్యక్రమంలో భరోసా సమన్వయకర్త సుమలత, సహాయ పోలీసు అధికారి కస్తూరి, పోలీసు కానిస్టేబుల్ రాంబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సిబ్బంది కార్యాలయంకు వచ్చే ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి.

– భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట.

**భద్రాచలం సెప్టెంబర్ 18 మన మీ వార్త:** ఎంతో నమ్మకముతో వివిధ సమస్యల గురించి పై అధికారుల దృష్టికి తీసుకొని పోయి పరిష్కరించుకోవడానికి సబ్ కలెక్టర్ మరియు తాసిల్దార్ కార్యాలయాలకు ప్రజలు వస్తూ ఉంటారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మర్యాదపూర్వకంగా పలకరించి సాధ్యమైనంత తొందరగా వారి సమస్యలు పరిష్కరించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల శ్రేష్ట సంబంధిత రెవెన్యూ సిబ్బందికి ఆదేశించారు.

శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయము మరియు భద్రాచలం తాసిల్దార్ కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించి వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సిబ్బంది వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ముఖ్యంగా నియమ నిబంధనల ప్రకారం మీసేవ ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని, వృద్ధులు దివ్యాంగులు ఒంటరి మహిళల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి వెంటనే వారి సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. వర్షాకాలం నడుస్తున్నందున కార్యాలయం ప్రాంగణంలో చెత్తాచెదారం పిచ్చి మొక్కలు పేరుకుపోకుండా శుభ్రంగా ఉంచాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ సిబ్బంది సక్రమంగా తమ విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తహసిల్దార్ రవికుమార్ డిటి బాలకృష్ణ జూనియర్ అసిస్టెంట్ రామ్ నాయక్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ విద్యాలయాలలో చదువుతున్న విద్యార్థులకు వారం రోజులలో యూనిఫాం అందేలా చూడాలి.

– ఐటీడీఏ పీవో బి రాహుల్.




**భద్రాచలం సెప్టెంబర్ 18 మన మీ వార్త:** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల,వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థుల యూనిఫామ్స్ పంపిణీ విషయంలో నిర్లక్ష్య వైఖరి కనబరిస్తే సంబంధిత ఏటిడిఓ, హెచ్ఎం, వార్డెన్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ హెచ్చరించారు.

శుక్రవారం ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, ఏటీడీవోలు, హెచ్ఎం, వార్డెన్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాల విద్యార్థులకు యూనిఫామ్ తో పాటు కల్పించవలసిన మౌలిక వసతులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేదీలోగా ప్రతి ఇన్స్టిట్యూషన్లో విద్యార్థినీ విద్యార్థులకు తప్పనిసరిగా యూనిఫామ్ అందేలా సంబంధిత హెచ్ఎం బాధ్యత తీసుకోవాలని, విద్యార్థుల యూనిఫామ్ పంపిణీ బాధ్యత తీసుకున్న ఏపీఎంలు, ఎస్ హెచ్ జి గ్రూపు మహిళలను అధిక సంఖ్యలో నియమించి త్వరగా యూనిఫామ్ కుట్టి త్వరితగతిన పంపిణీ జరిగేలా చూడాలని అన్నారు. సంబంధిత ఏ టి డి వో లు హెచ్ఎంలు వారి పరిధిలో ఉన్న జిపిఎస్, ఏ హెచ్ ఎస్ పాఠశాలలను తప్పనిసరిగా పర్యవేక్షించి ఉద్దీపకం, విద్యార్థులకు యూనిఫామ్ తయారీ పంపిణీ మరియు వారధికి సంబంధించిన సబ్జెక్టులు విద్యార్థులకు బోధిస్తున్నది లేనిది చూడాలని అన్నారు. కొన్ని పాఠశాలల్లో టీచర్లు తక్కువ ఉన్నచోట విద్యార్థులకు చదువుకు ఇబ్బంది కలగకుండా సర్దుబాటు చేయడం జరిగిందని, హెచ్ఎంలు రిలీవ్ చేసిన టీచర్లు వెంటనే జాయిన్ కావాలని, రిలీవ్ అయి జాయిన్ కానీ టీచర్లకు సెలవు కింద పరిగణించి వారి వేతనము నిలుపుదల చేయాలని ఏటీడీవోలకు ఆదేశించారు. హెచ్ఎంలు గనుక రిలీవ్ చేయకపోతే హెచ్ఎం లపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఏటీడీవోలు, హెచ్ఎంలు మీ పరిధిలో ఉన్న పాఠశాలలను పర్యవేక్షించినప్పుడు తప్పనిసరిగా ఫోటోలు గ్రూపులో పెట్టాలని,లేనియెడల మీరు విధులు సక్రమంగా చేయడం లేదని అనుకోవలసి వస్తుందని అన్నారు. సంబంధిత ఏ టి డి వో లు, హెచ్ఎంలు బాధ్యతగా పనులు చేయాలని, విధులు నిర్వహించని వారిపై సీరియస్ యాక్షన్ తీసుకునే వరకు కాలయాపన చేయవద్దని హెచ్చరించారు.

ఈ నెలలో సీఎంతో సమీక్ష ఉన్నందున ట్రైబల్ వెల్ఫేర్ ఇన్స్టిట్యూషన్లలో తప్పనిసరిగా విద్యార్థులందరికీ యూనిఫామ్ అందేలా చూడాలని అన్నారు. ఏపీఎంలు సమయాన్నికూలంగా యూనిఫామ్ లు పంపిణీ చేయాలని, యూనిఫామ్ విషయంలో నిర్లక్ష్య వైఖరి కనబరిస్తే సంబంధిత హెచ్ఎంలు వెంటనే డిడి దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. వర్షాకాలం నడుస్తున్నందున ప్రతి ఇన్స్టిట్యూషన్లో మెనూ సక్రమంగా పాటించాలని, పిల్లలు ఎవరు రాత్రిపూట బయటికి రాకుండా చూడాలని, పిల్లలు ఎవరైనా అస్వస్థతకు గురి అయితే వెంటనే దగ్గర్లో ఉన్న పీహెచ్సీలకు తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించాలని, పిల్లల ఆరోగ్య విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్ నిధులు వచ్చి ఉన్నాయని, సంబంధిత హెచ్ఎం, వార్డెన్ లు ఆశ్రమ పాఠశాలల్లో మీ సేవ కేంద్రం ద్వారా క్యాంపులు పెట్టించి, ప్రతి పిల్లవాడికి కులము, నివాసము మరియు ఇన్కమ్ సర్టిఫికెట్లు సంబంధిత ఎమ్మార్వో లను సమన్వయం చేసుకొని జారీ అయ్యేలా చూడాలని, క్యాంపులు పెట్టే సమయానికి పిల్లల యొక్క డాక్యుమెంటేషన్ వారి తల్లిదండ్రులకు తెలియజేసి తెప్పించుకోవాలని అన్నారు.

సంబంధిత ఏటీడీవోలు ముఖ్యంగా యూనిఫాం ఉద్దీపకం, వారధి వర్క్ బుక్ లపై ప్రత్యేక శ్రద్ధ చూపించి విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా చూడాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన, సంబంధిత ఏటీడీవోలు, హెచ్ఎం, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం, పర్యావరణ పరిరక్షణతో పాటు

# గణేష్ ఉత్సవాల భద్రతకు ప్రాధాన్యత



**కరీంనగర్** వీణవంక ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు పోలీసుల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, తెలిపారు.వీణవంక మండలం కోర్కల్ గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవం, ఉచిత కంటి వైద్య శిబిరం, వీణవంక పోలీస్ స్టేషన్లో చిల్డ్రన్ పార్కు ప్రారంభోత్సవం కార్యక్రమాల్లో సీపీ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.స్థానిక ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సీపీ ప్రారంభించి, ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్కును ప్రారంభించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే పిల్లలు, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ఇటువంటి సౌకర్యాలు ఉపయోగపడతాయని తెలిపారు.గణేష్ మండపాల వద్ద భద్రతా చర్యలు:అనంతరం కోర్కల్ గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లోని పలు గణేష్ మండపాలను సీపీ సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. మండపాల వద్ద విద్యుత్, ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని నిర్వాహకులకు సూచించారు. నిమజ్జనం సందర్భంగా భక్తులు అప్రమత్తంగా ఉండాలని, పోలీసుల సూచనలు పాటిస్తూ ప్రశాంతంగా ఉత్సవాలను నిర్వహించాలని తెలిపారు.నిమజ్జన ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ భద్రత, బారికేడింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు అధికారులకు సూచించారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని సీపీ కోరారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ మాధవి, జమ్మికుంట రూరల్ ఇన్స్పెక్టర్ వెంకటి, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి, ఇతర పోలీసు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నీట్ సంస్కరణలపై నెలాఖరుకల్లా తొలి మధ్యంతర నివేదిక

నీట్ పరీక్షలో నిర్మాణాత్మక సంస్కరణలపై సలహాలు ఇచ్చేందుకు నందన్ నిలేకని నేతృత్వంలో ఏర్పాటైన అత్యున్నత స్థాయి కమిటీ ఈ నెలాఖరుకల్లా తొలి మధ్యంతర నివేదికను సమర్పించే అవకాశం ఉంది. ఈ మేరకు కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. జస్టిస్‌్రూా నరసింహ, జస్టిస్ అలోక్ అరాధేలతో కూడిన ధర్మాసనానికి సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ విషయాన్ని వెల్లడించారు. ఇస్రో మాజీ చైర్మన్ కె.రాధాకృష్ణన్ నేతృత్వంలోని గత కమిటీ సభ్యులతోనూ నిలేకని ప్యానెల్ విస్తృతంగా చర్చలు జరిపిందని తెలిపారు. దీనిపై స్పందించిన ధర్మాసనం, ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై అఫిడవిట్ దాఖలు చేయాలని ఋూ్రూ జాయింట్ సెక్రటరీని ఆదేశించింది. ఈ మేరకు రెండు వారాల్లోగా పురోగతిని తెలియజేస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని స్పష్టం చేసింది.

నీట్ పరీక్ష నిర్వహణ కోసం శాశ్వత సిబ్బందితో కూడిన పటిష్టమైన, శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయడమే అత్యంత కీలకమని కోర్టు స్పష్టం చేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చీూా కొత్తగా అప్‌గ్రేడ్ చేసిన కేంద్రాన్ని తాము స్వయంగా సందర్శించి వ్యవస్థను పరిశీలిస్తామని న్యాయమూర్తులు పేర్కొన్నారు. "వ్యవస్థ సరిగ్గా పనిచేస్తుందో లేదో, సిబ్బంది ఎలా ఉన్నారో చూడటానికి మేమే ఒక రోజు అక్కడికి వస్తాము. మొత్తం వ్యవస్థకు శాశ్వతత్వం ఉండటమే కీలకం అని మీరు తెలుసుకోవాలి. ఒక శాశ్వత స్థలం, శాశ్వత ఏర్పాట్లు ఉండాలి. కనీసం సగం మంది సిబ్బంది అయినా అక్కడ ఉండాలి. అందరూ డిప్యూటేషన్‌పై వచ్చినవారు కాకూడదు. శాశ్వత సిబ్బంది ఉండాలి. అప్పుడే ఒక శాశ్వత నిర్మాణం ఏర్పడుతుంది. జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్‌టీఏ) కొత్తగా ఆధునీకరించిన కేంద్రాన్ని సందర్శించి, అక్కడి వ్యవస్థను పరిశీలించాలని తాము భావిస్తున్నాం." అని ధర్మాసనం చెప్పింది. ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఫైమా) తరపున న్యాయవాది తన్వి దుబే దాఖలు చేసిన పిటిషన్‌తో సహా పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే ఆగస్టు 19న విచారించిన సుప్రీం, ఎన్‌టీఏలో సంస్కరణలను సంస్థాగతం చేయాల్సిన అవసరం ఉందని గమనించింది. ఇందుకోసం రాధాకృష్ణన్ ప్యానెల్, నీలేకని కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి తీసుకున్న చర్యల గురించి తమకు తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. అంతకుముందు నీట్ ప్రశ్నపత్రం లీకేజీ దుమారం రేపిన వేళ కేంద్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యల్లో భాగంగా పరీక్షా విధానంలో సంస్కరణలపై సిఫార్సులకు కమిటీని ఏర్పాటు చేసింది. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని నేతృత్వంలో హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. ఇందులో నందన్ నీలేకనితో పాటు మరో ఐదుగురు ఈ టాస్క్ ఫోర్సులో సభ్యులుగా నియమించారు. ఇస్రో మాజీ ఛైర్మన్ యస్. సోమనాథ్, ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ డైరెక్టర్ తపన్ డేకా, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ వి. కామకోటి, కేంద్ర విద్యాశాఖ మాజీ కార్యదర్శి అనితా కర్వాల్, లాజిస్టిక్స్, పరిపాలనా నిపుణుడు అమృత్ లాల్ మీనా ఉన్నారు.

**ప్రధాన బాధ్యతలు**

చీూా పరీక్ష వ్యవస్థను పునర్వ్యవస్థీకరించడం పరీక్షల్లో సాంకేతిక భద్రతను బలోపేతం చేయడం పేపర్ లీకులు, మాల్‌ప్రాక్టీస్‌ను అరికట్టేందుకు కొత్త వ్యవస్థలు రూపొందించడం పరీక్షల నిర్వహణలో నిర్మాణాత్మక సంస్కరణలు సూచించడం డిజిటల్ భద్రత, అభ్యర్థుల ధ్రువీకరణ, డేటా రక్షణకు అత్యాధునిక సాంకేతిక పరిష్కారాలు సిఫార్సు చేయడం భవిష్యత్తులో జాతీయ స్థాయి పరీక్షలు పారదర్శకంగా, విశ్వసనీయంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించడం

## నందిగ్రామ్ ఉపఎన్నికల్లో 'దీదీ'కి షాక్

బంగాల్ రాజకీయాల్లో ఊహించని పరిణామం జరిగింది. ఉపఎన్నికలు జరగనున్న వేళ మమతా బెనర్జీకి ఎదురుదెబ్బ తగిలింది. నందిగ్రామ్ అసెంబ్లీ ఉపఎన్నిక బరిలో నుంచి బంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వర్గం అభ్యర్థి సంచిత ప్రధాన్ దేవ్ అనూహ్యంగా తప్పుకున్నారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడానికి ఒక్క రోజు ముందు ఆమె తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. తమ అభ్యర్థి నామినేషన్ ఉపసంహరించుకున్న నేపథ్యంలో, నందిగ్రామ్ ఉపఎన్నికలో కాంగ్రెస్?కు తాము పూర్తి మద్దతు ఇస్తామని మమత ప్రకటించారు. తన వర్గం అభ్యర్థి పోటీ నుంచి తప్పుకున్న కొద్ది గంటలకే ఆమె ఈ ప్రకటన చేశారు. ఈ పరిస్థితుల్లో రాహుల్ గాంధీ, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తనకు సంఘీభావం ప్రకటించారని వెల్లడించారు. తామంతా కలిసికట్టుగా బీజేపీపై పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అక్టోబర్ 6న జరగనున్న ఉప ఎన్నికల కోసం మమతా నేతృత్వంలోని వర్గానికి 'మమతా ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' అనే పేరును 'ఫుట్‌బాల్ ప్లేయర్' గుర్తును ఎన్నికల సంఘం శుక్రవారం కేటాయించింది. అదే సమయంలో ప్రత్యర్థి అరూప్ రాయ్ నేతృత్వంలోని వర్గానికి 'డెమోక్రటిక్ తృణమూల్ కాంగ్రెస్' పేరు 'ఎన్వలప్' (కవరు) గుర్తును కేటాయించింది. టీఎంసీ పేరు, ఎన్నికల గుర్తు విషయంలో ప్రత్యర్థి వర్గాల మధ్య తీవ్ర వివాదం నడుస్తున్న తరుణంలో ఎన్నికల సంఘం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. అయితే, తృణమూల్ కాంగ్రెస్‌కు సాంప్రదాయంగా ఉన్న ఎన్నికల గుర్తును తొలగించడాన్ని మమతా బెనర్జీ వర్గం తీవ్రంగా ఖండించింది. ఈసీ నిర్ణయం వెలువడిన కొన్ని గంటల్లోనే సంచిత ప్రధాన్ దేవ్ తన నామినేషన్ ఉపసంహరించుకోవడం బంగాల్ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**అసలేం జరిగింది?**

నందిగ్రామ్ నుంచి మమతా వర్గం తరఫున బరిలోకి దిగిన సంచిత ప్రధాన్ దేవ్ తన భర్త సత్యజిత్‌తో కలిసి బంగాల్ సచివాలయం 'నబన్న'కు వెళ్లారు. అక్కడ సీఎం సువేందు అధికారితో భేటీ అయ్యారు. సమావేశం ముగిసిన వెంటనే ఆమె తన నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకున్నారు. దీంతో ఉపఎన్నికలో నందిగ్రామ్ నియోజకవర్గంలో 'మమతా ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' వర్గానికి అభ్యర్థి లేకుండా పోయారు.

**'ప్రతిపక్షాలను విచ్ఛిన్న చేయడమే బీజేపీ లక్ష్యం'**

మరోవైపు, ఈ పరిణామాలపై మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలను విచ్ఛిన్న చేయడం, బలహీనపరచడమే బీజేపీ లక్ష్యంగా పెట్టుకుందని మమత ఆరోపించారు. అలాగే, 28 ఏళ్లుగా ఉన్న తమ పార్టీ అధికారిక గుర్తును ఈసీ ఏ విధంగా స్తంభింపజేస్తుందని ప్రశ్నించారు. ఆ పరిణామాన్ని "ప్రజాస్వామ్యానికి చీకటి రోజు"గా మమతా అభివర్ణించారు. 'గత 28 ఏళ్లుగా, అంటే ఆరంభం నుంచి తమ వద్ద ఉన్న గుర్తును వారు (ఈసీ) ఎలా స్తంభింపజేయగలరు?' అని వ్యాఖ్యానించారు. అదే సమయంలో టీఎంసీలోని తిరుగుబాటు నేతలు బీజేపీకి పనిచేస్తున్నారని విమర్శలు గుప్పించారు. కేవలం బంగాల్‌లోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా ఎన్నికలను అపహాస్యం చేసిందని ఆరోపించారు. నిన్నటి దాకా తమ పార్టీ గుర్తుపై ఎన్నికై గెలిచిన వారే నేడు అదే గుర్తును సవాల్ చేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్రలోని రాజకీయ పరిణామాలను ప్రస్తావిస్తూ, "ముందు ఉద్ధవ్ ఠాక్రే పార్టీని, ఆ తర్వాత ఎన్‌సీపీని విచ్ఛిన్నం చేశారు. ఇప్పుడు మాపై పడ్డారు. టీఎంసీ పేరు, దాని గుర్తును నిలవనివ్వనని సువేంధు అధికారి గతంలోనే చెప్పారు. కానీ, వాళ్లు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ వారికి మేం తలవంచం" అని మమతా ఆరోపించారు. కాబట్టి, నందిగ్రామ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని, 'ఇండి కూటమిని బలోపేతం చేయడానికి' తమ పార్టీ నిర్ణయించిందని మమత స్పష్టం చేశారు.

## మోదీకి యూఏఈ అధ్యక్షుడు ఫోన్

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత ప్రధాని నరేంద్ర మోదీకి శుక్రవారం రోజు ఫోన్ చేసి మాట్లాడారు. ప్రధాని మోదీ 76వ పుట్టిన రోజు (సెప్టెంబర్ 17) సందర్భంగా ఆయనకు యూఏఈ అధ్యక్షుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫోన్ కాల్‌లో ఇరువురు నేతలు పశ్చిమాసియా ప్రాంత పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఇదే సమయంలో భారత్– యూఏఈ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపైనా చర్చించారు. ఈ మేరకు భారత ప్రధాన మంత్రి కార్యాలయం (ృమీూ) ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది. మోదీ గురువారం రోజు 76వ ఏట అడుగుపెట్టిన సందర్భంగా ఇరు నేతల మధ్య ఈ ప్రత్యేక సంభాషణ జరిగింది. పీఎంఓ ప్రకారం, ఈ సంభాషణ సందర్భంగా పశ్చిమాసియాలోని తాజా పరిస్థితులపై ఇరువురు నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. పశ్చిమాసియా ప్రాంతంలో శాంతి, భద్రత, స్థిరత్వాన్ని ప్రోత్సహించడానికి అవసరమైన అన్ని ప్రయత్నాలలో తమ నిరంతర సహకారం, సమన్వయాన్ని కొనసాగించడానికి కట్టుబడి ఉన్నట్లు నేతలు పునరుద్ఘాటించారు.

# కిరణ్ అబ్బవరం నిర్మాతగా హతః.. ఆసక్తిగా టీజర్



కిరణ్ అబ్బవరం హీరోగా మాత్రమే కాదు.. నిర్మాతగానూ ఇండస్ట్రీలో రాణిస్తున్నారు. ఇప్పటికే తన బ్యానర్‌లో తిమ్మరాజుపల్లి టీవీ సినిమాతో నిర్మాతగా మారారు. తాజాగా తన క ప్రొడక్షన్స్ నిర్మాణంలో మరో సినిమా వచ్చేస్తోంది. ఈ సారి థ్రిల్లర్ జానర్‌లో మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్ రిలీజ్ చేశారు మేకర్స్. కుష్లు మద్దాల, రెహ్మాన్, నమ్రిత ఎంవీ, తనూజ పుట్టస్వామి కీలక పాత్రల్లో వస్తోన్న థ్రిల్లర్ మూవీ హతః. ఈ సినిమాకు అనుష్ గోరాక్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్ రిలీజ్ చేశారు. ఈ టీజర్‌లోని సన్నివేశాలు చూస్తుంటే హారర్ థ్రిల్లర్‌గానే తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఈ మూవీని దీపావళి కానుకగా నవంబరు 6న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ విషయాన్ని అఫీషియల్‌గా ప్రకటించారు. కాగా.. ఈ సినిమాకు జేసిన్ జార్జ్ సంగీతమందిస్తున్నారు.




# సీఎం విజయ్ కుమారుడి దర్శకత్వంలో సందీప్ కిషన్.. 'సిగ్మా' ట్రైలర్ విడుదల

యంగ్ హీరో సందీప్ కిషన్ నటిస్తున్న తాజా చిత్రం 'సిగ్మా'. ఈ సినిమా తెలుగు ట్రైలర్‌ను శుక్రవారం విడుదల చేశారు. యాక్షన్, అడ్వెంచర్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి తమిళనాడు సీఎం విజయ్ కుమారుడు జేసన్ సంజయ్ దర్శకత్వం వహించడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. దర్శకుడిగా జేసన్‌కు ఇదే తొలి చిత్రం కావడంతో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. విడుదలైన ట్రైలర్‌ను బట్టి ఇదొక స్టైలిష్ యాక్షన్, ట్రెజర్ హంట్ మూవీ అని స్పష్టమవుతోంది. భారీ యాక్షన్ సన్నివేశాలు, ఛేజింగులు, నిధి అన్వేషణకు సంబంధించిన విజువల్స్ ఆకట్టుకుంటున్నాయి. యాక్షన్, అడ్వెంచర్‌తో పాటు కాస్తంత హాస్యం కూడా జోడించినట్లు ట్రైలర్ సూచిస్తోంది. ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన కథానాయికగా ఫరియా అబ్దుల్లా నటిస్తోంది. రాజు సుందరం, సంపత్ రాజ్, శివ్ పండిట్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే సినిమా షూటింగ్ పూర్తయినట్లు చిత్రబృందం ప్రకటించింది. గతేడాది డిసెంబర్‌లో విడుదలైన టీజర్‌తో మంచి బజ్ క్రియేట్ చేసిన 'సిగ్మా', ఇప్పుడు ట్రైలర్‌తో అంచనాలను మరింత పెంచింది. తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా పంపిణీ హక్కులను ప్రముఖ సంస్థలైన మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ (కోస్తాంధ్ర, తెలంగాణ), ఎస్వీఆర్ సినిమా (సీడెడ్) దక్కించుకోవడం విశేషం.

# 'రాకా'పై పెరుగుతున్న ఆసక్తి.. '37' తర్వాత మరో క్రిప్టిక్ టీజర్!

అల్లు అర్జున్-అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సైన్స్ ఫిక్షన్ మూవీ 'రాకా'పై ఆసక్తి మరింత పెరుగుతోంది. సినిమా కథ, పాత్రలకు సంబంధించిన వివరాలను మేకర్స్ ఇప్పటికీ రహస్యంగానే ఉంచుతున్నారు. తాజాగా మరో క్రిప్టిక్ టీజర్‌ను విడుదల చేయడంతో అభిమానుల్లో కొత్త చర్చ మొదలైంది. సన్ పిక్చర్స్ విడుదల చేసిన ఈ వీడియోలో.. "అసాధ్యంగా అనిపించిన దానిని దాటి.. ఊహించడానికి ధైర్యం చేశాం. దాన్ని ఆర్కైవ్ చేయడానికి ధైర్యం చేశాం. రాకా: ఏ గ్లోబల్ ట్రయంఫ్" అంటూ క్యాప్షన్ ఇచ్చారు. అయితే 'గ్లోబల్ ట్రయంఫ్' అంటే ఏంటి? సినిమాకు సంబంధించిన ఏ అంశాన్ని ఇది సూచిస్తోంది? అనే విషయాలను మాత్రం వెల్లడించలేదు. ఒకరోజు ముందు మేకర్స్ విడుదల చేసిన '37' అనే సంకేతం కూడా ఇప్పటికే సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు 'గ్లోబల్ ట్రయంఫ్' అనే మరో క్లూతో అసలు కథేంటన్న ఆసక్తిని మరింత పెంచారు. 'రాకా' రెండు కాలాల్లో సాగే




కథగా తెలుస్తోంది. ఆధునిక కాలానికి సంబంధించిన కథలో మృణాల్ ఠాకూర్ కీలక పాత్రలో కనిపించనున్నారు. పురాణ వైదిక కాలానికి సంబంధించిన భాగంలో దీపికా పదుకొణె, జాన్వీ కపూర్, రష్మిక మందన్న నటిస్తున్నట్లు సమాచారం. దీపిక ఓ గర్భిణి పాత్రలో కనిపించనున్నట్లు గతంలో కథనాలు వచ్చాయి. రష్మిక ఆమెకు మార్గదర్శిగా, రక్షకురాలిగా కనిపిస్తారని సమాచారం. జాన్వీ గిరిజన రాణి పాత్రలో నటించనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రం అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్‌కు తొలి సినిమా. షారుక్ ఖాన్ కూడా అంతర్జాతీయ షెడ్యూల్‌లో కీలక అతిథి పాత్ర కోసం షూటింగ్‌లో పాల్గొననున్నట్లు సమాచారం. అయితే '37'కు 'గ్లోబల్ ట్రయంఫ్'కు ఉన్న సంబంధం ఏంటన్నది మాత్రం మేకర్స్ ఇంకా వెల్లడించలేదు.



# మగాళ్లు జిందాబాద్.. శ్రీనందు టైటిల్ రివీల్

టాలీవుడ్ హీరో శ్రీనందు, లక్ష్మీ ప్రధాన పాత్రల్లో వస్తోన్న మూవీ మగాళ్లు జిందాబాద్. ఈ సినిమాకు నారా ప్రవీణ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని గోల్డెన్ ఆర్క్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రసాద్ భాస్కర్ల, చైతన్య వంగవరపు నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ టైటిల్ చూస్తుంటే మగాళ్ల జీవితాల నేపథ్యంలోనే కథ ఉండనుందని తెలుస్తోంది. ఈ చిత్రాన్ని ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్నట్లు పోస్టర్స్ చూస్తుంటే అర్థమవుతోంది. ఈ చిత్రంలో వైవా హర్ష, వెన్నెల కిశోర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకు శ్రీచరణ్ పాకాలా, మదిన్ ఎస్కే సంగీత దర్శకులుగా వ్యవహరిస్తున్నారు.




# ఉపేంద్ర బర్త్‌డే స్పెషల్.. 'జాంబీ రెడ్డి 2' నుంచి రియల్ స్టార్ ఫస్ట్ లుక్ రిలీజ్!

కన్నడ రియల్ స్టార్ ఉపేంద్ర పుట్టినరోజు సందర్భంగా టాలీవుడ్ మోస్ట్ అవేటెడ్ సీక్వెల్ 'జాంబీ రెడ్డి 2' నుంచి మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాకు సంబంధించిన ఉపేంద్ర ఫస్ట్ లుక్‌ను విడుదల చేయగా, ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ పోస్టర్ తెగ వైరలవుతోంది. ప్రపంచాన్ని తలకిందులు చేసేందుకు రియల్ స్టార్ సిద్ధమవుతున్నారంటూ చిత్రబృందం విడుదల చేసిన ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. ఇప్పటివరకు వెండితెరపై ఎన్నడూ చూడని సరికొత్త, వైవిధ్యమైన అవతార్‌లో ఉపేంద్ర కనిపించబోతున్నారని మేకర్స్ తెలిపారు. ఆయన పాత్రలో కనిపించే మ్యాడ్‌నెస్, మరియు మాస్ కలగలిసిన సరికొత్త ఫ్లేవర్ ప్రేక్షకులను ఖచ్చితంగా షాక్‌కు గురిచేసేలా ఉంటుందని యూనిట్ పేర్కొంది. సూపర్‌హీరో తేజ సజ్జాతో కలిసి ఉపేంద్ర స్క్రీన్ షేర్ చేసుకోబోతుండటం ఈ సినిమాకు ప్రధాన హైలైట్ కానుంది. వీరిద్దరి కలయికలో వచ్చే మాస్ రచ్చ ఎలా ఉండబోతుందనే ఆసక్తి ప్రస్తుతం సర్వత్ర నెలకొంది. మొత్తానికి 'జాంబీ రెడ్డి 2' తో రాబోతున్న ఈ నెక్స్ట్ లెవెల్ మ్యాడ్‌నెస్ కోసం ప్రేక్షకులు, అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు.